క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

డిండి : మండల కేంద్రానికి చెందిన చింతపల్లి కుమార మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణానికి చెందిన డిండి యువత చేయూత ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, నూకం వెంకటేష్, చింతపల్లి నరేష్, గోవర్ధన్, బాలయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పెద్దవూర : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నూతన కమిటీని న్నుకున్నట్లు విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పులిమాల కృష్ణారావు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా బొనిగె విద్యాసాగర్, బొంగరాల వెంకటేశ్వర్లు, కుక్కమూడి ముత్యాలు, తుడుం రవీందర్, ఆదిమళ్ల సత్యనారాయణ, తరి రవికుమార్, ఊరె ప్రభాకర్, కలకొండ పరమేష్, బుడిగపాక లక్ష్మణ్, జెల్లా కొండల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

పెండింగ్ పారితోషికాన్ని చెల్లించాలి

వేములపల్లి : ఆశాలకు పెండింగ్‌లో ఉన్న పారితోషికాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన ఆశాలతో కలిసి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యాధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. లెప్రసీ సర్వే చేసిన ఆశాలకు ఇంతవరకు పారితోషికం అందించలేదని, అదేవిధంగా గత నెల అందాల్సిన నెలవారి పారితోషికం కూడా ఇంతవరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రాధిక, సుజాత, దేవకమ్మ, కవిత, రేణుక, లక్ష్మీ,రజిత తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : దామరచర్ల మండలం గణేష్‌పాడు గ్రామంలో సోమవారం రాత్రి రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన రమావత్ సైదు తలకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సైదను మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శించారు. సైదుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాం నాయక్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మద్దతు

మిర్యాలగూడ టౌన్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ ఫెడరేషన్ కులాల సమితి నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల పిచ్చంరాజు అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీసీ ఫెడరేషన్ కుల సంఘాలన్ని ఐక్యంగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీలకు సరైనా గౌరవం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కూడా బీసీలకు తగిన అవకాశం ఇస్తుందన్న నమ్మకం ఉందన్నారు. తెలంగాణలో బీసీ కులాల ఫెడరేషన్‌కు కూడా తగిన న్యాయం చేస్తారనే నమ్మకం సీఎం రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు గుంటోజు మధు, రుషికేశ్వర్ రాజు, ఎస్‌కె రఫీ, సత్యనారాయణరాజు, తంగేళ్ల హరి తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మాడుగులపల్లి : ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని జెడ్పీటీసీ పుల్లెంల సైదులు అన్నారు. మంగళవారం మండలంలోని తోపుచర్లలో ఎన్‌ఆర్‌జీఎస్ రూ.10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌని నిరంజన్, ఎరుకలి వెంకన్న, మంగ యాదయ్య, కట్టా శ్రీనివాస్ రెడ్డి, మీసాల నాగేందర్, పెరుమాళ్ల భరత్, దేవయ్య, కిన్నెర శ్రవణ్, మంగా అంజి, రాచూరి యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు జంక్ ఫుడ్ తినిపించొద్దు



త్రిపురారం : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్



నాగార్జునసాగర్ : చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

త్రిపురారం : చిన్నారులకు జంక్ ఫుడ్ తినిపించొద్దని, విటమిన్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకునే విధంగా చూడాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ సమీరా భేగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రక్తహీనతను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ రోజు వారి ఆహారంలో చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

పెద్దవూర : చిరుధాన్యాలతో గర్భిణులు, బాలింతలు, విద్యార్థినులకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ చలకుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ గౌసియా అన్నారు. మంగళవారం మండలంలోని చలకుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు, పౌష్టికాహారం లభించే వాటిని ప్రదర్శించి అవగాహన కల్పించి మాట్లాడారు. తృణధాన్యాలతో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శాంత, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీప్రభ, ఆయా పద్మ పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన ఉండాలి

మిర్యాలగూడ టౌన్ : పూర్వ ప్రాథమిక విద్యపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల అన్నారు. మంగళవారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని దుర్గానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పోషణ్ పక్షం కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య, 3 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు శారీరక అభివృద్ధి, ప్రీ స్కూల్ విద్య ఆవశ్యకత, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచ ర్లు నసీమా సుల్తానా, జి. కవిత, కె. సునితలతో పాటు పిల్లల తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోలని మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోగల మహిళలకు పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ గౌసియాభేగం చిరుధాన్యాలు, వాటి వినియోగం పోషక విలువలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఉమాదేవి పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాల్గొనడం అభినందనీయం

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో పాల్గొనడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, పి. మద్దిలేటి అన్నారు. మండలంలోని కొత్తగూడెంలో కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. వారం రోజుల పాటు గ్రామంలో శ్రమదానంతో పాటు ఆరోగ్యం, సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలు, డ్రగ్స్ వాడకం- అనార్థాలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. గ్రామ పరిస్థితులను తెలుసుకోవడానికి సర్వే నిర్వహించాలన్నారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏ డైరక్టర్ ప్రాన్సిస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, నరేష్, స్వప్న, వెంకన్న, హాము, పరమేష్, రమణయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భిక్షమయ్య

మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

వేములపల్లి : రైతులను దోచుకుంటున్న మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పంటల కోత సమయంలో రైతులు పండించిన ధాన్యానికి రూ.2700 చెల్లించి ఆ తరువాత క్వింటాకు రూ.2400 మాత్రమే చెల్లిస్తూ మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకుందామంటే సిండికేట్‌గా మారిన మిల్లర్లతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే స్పందించి క్వింటాకు రూ.3వేలు చెల్లించాలని, ఈ కార్యక్రమంలో ప్రణీత్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, విష్ణు,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఆరేడు నెలలుగా కార్మికులకు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్ని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా పని చేసినా కనీస వేతనాలు అందడం లేదని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రమాదం జరిగినప్పుడు రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని కార్మికులకు అవసరమైన యూనిఫాం, బూట్లు, పరికరాలు అందించాలని కోరారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, రొండి శ్రీనివాస్, దయానంద్ తదితరులున్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం



తిరుమలగిరి : విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తున్న యంఎస్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని మండల విద్యాశాఖ యంఎన్‌ఓ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పదో తరగతి విద్యార్థులకు యంఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసి పరీక్ష సామగ్రిని ఆయన మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు నోవ, రెడ్యా నాయక్, మధుసూధన్, పార్వతమ్మ, వినయ్‌కుమార్, భాను, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాహెల్ కుమారీ, శశిధర్‌రెడ్డి, చంద్రకళ, మోతీలాల్,సునిత, వెంకటేశ్వర్లు, యంఎస్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షప్యాడ్లు పంపిణీ

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను మంగళవారం వైఆర్‌పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పి.గీత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు మంజుల, యాదగిరిరెడ్డి, వీరస్వామి, శేఖర్, రఘునాద్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంద నరేందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 120 మందికి మంగళవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివాలని అప్పుడే విషయంపై పూర్తి అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఏ.శైలజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణయ్య, రమాదేవి, సరోజినిదేవి, చంద్రమణి, శోభ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు దాత కానిస్టేబుల్ బొమ్మగాని రాంబాబు పరీక్ష ప్యాడ్లను మంగళవారం అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మారం బిక్షమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్, ఐక్య వేదిక నాయకులు రాచూరి జానకిరామయ్య, జులూరి పుండరీచారి, ఉపాధ్యాయులు పద్మావతి, గీత, పండిత్‌రెడ్డి, కవిత, ప్రవీణ్, సరిత, సురేందర్, దేవేందర్‌రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.

దేవరకొండను కరువు మండలంగా ప్రకటించాలి

దేవరకొండ : దేవరకొండ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నల్లా వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని ఆంగోతుతండా, జాల్‌తండాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి వ్యవసాయం సాగుచేస్తుంటే నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.1లక్ష నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పంటలు పరిశీలించి నివేదికలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగయ్య, నరేష్, రమేష్ పాల్గొన్నారు.



పంట పొలాలను పరిశీలించి మాట్లాడుతున్న వెంకటయ్య

ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనది

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ముస్లింలకు రంజాన్ మాసం అతి పవిత్రమైందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులతో కలిసి మొదటిరోజు మంగళవారం పట్టణంలోని చిన్న మసీద్‌లో ఎమ్మెల్యే నమాజ్ చదివి రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు ముస్లిం సోదరులు, సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ప్రార్థనలు చేయాలని కోరారు. అనంతరం మసీద్ కమిటీ సభ్యులు, పట్టణ ముస్లిం సోదరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



విద్యార్థులతో ఏటీడీఓ లక్ష్మారెడ్డి

పెద్దవూర : పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా సహాయ గిరిజన అభివృద్ధి అధికారి (ఏటీడీఓ) కడారు లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులందరికీ జిల్లా వ్యాప్తంగా తన సొంత ఖర్చులతో ఒక్కొక్క విద్యార్థికి రూ.5వేలు ఇస్తానని తెలిపారు. పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం డి.బాలోజీ, వార్డెన్‌లు కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు కూస్‌రెడ్డి రాంరెడ్డి, ఎండీ.షబీర్, బి.కృష్ణ, సైదులు, శ్రీనునాయక్, సంధ్య, రామయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలుకు వేలం

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామంలో వెలసిన శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన భూములు కౌలుకు వేలంపాట మంగళవారం నిర్వహించారు. వేలం పాటలో 19 మంది రైతులు రూ.5వేల డిపాజిట్ చేసి పాల్గొన్నారు. సర్వే నంబర్ 48లో 5.02ఎకరాల భూమిని రూ.1.50లక్షలకు నార్ల చంద్రయ్య, సర్వే నంబర్.766లో మూడెకరాల భూమిని రూ.48వేలకు వీరబోయిన వెంకన్న, అదే సర్వే నంబర్‌లోని 4.08ఎకరాల భూమిని రూ.59వేలకు దుగ్గె జానయ్య, సర్వే నంబర్ 300లోగల 2.20గుంటల భూమిని రూ.31వేలకు వల్లంపట్ల అబ్రహం, సర్వే నంబర్ 290లో 1.21ఎకరాల భూమిని రూ.15వేలకు కోల పెద్దసైదులు, సర్వే నంబర్ 289లో 1.31ఎకరాల భూమిని రూ.43వేలకు కోల చంద్రయ్య వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఇన్‌చార్జ్ మేనేజర్ మృత్యుంజయశాస్త్రి మాట్లాడుతూ సర్వేనంబర్ 49లోగల 15ఎకరాల భూమిని అనివార్య కారణాల వల్ల వేలం పాటను రద్దు చేస్తూ తిరిగి ఈనెల 16న నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా దేవాలయ భూమికి ఇప్పటి వరకు రూ.3.60లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, అధికారులు నిఖిల్, విటల్, శ్రీనివాసమూర్తి, వేద పండితులు సతీష్‌శర్మ, రైతులు పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న అధికారులు

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

వేములపల్లి : నర్సరీల్లో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని డ్వామా ఏపీడీ నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. వేసవిలో ఎండలు ముదురుతున్నందున మొక్కలు ఎండిపోకుండా చూడాలని, ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటి వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శారద, ఏపీఓ మిరాజొద్దిన్, ఎఫ్‌ఏ తులసీ ఉన్నారు.

నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టానుసారం అడ్మిషన్లతో పాటు నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసిన బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్ అన్నారు. మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. అవినీతి అక్రమాలకు పాల్పడి ఎలాంటి అనుమతి లేకుండా ల్యాబ్ అసిస్టెంట్, స్వీపర్ పోస్టులను భర్తీ చేశాడని, జిల్లా కలెక్టర్, గురుకుల సెక్రటరీ ఆదేశాలు లేకుండా నాన్ టీచింగ్ పోస్టులు ఎలా భర్తీ చేస్తారన్నారు. ప్రిన్సిపాల్, ఆర్‌సీఓను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జగన్, సుమాన్, అఖిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం

వేములపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని పేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మండల కేంద్రంలో ఆయన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. పదేళ్లుగా బీఆర్‌ఎస్ పాలనతో పేదలకు ఇళ్లు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అర్హులందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటేష్, వెంకన్న, శ్రీకాంత్, పిచ్చయ్య, సైదులు, దయాకర్, చంటి, బన్ని తదితరులు పాల్గొన్నారు.

నేచర్ క్యాంపునకు కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

హాలియా : నాగార్జున సాగర్‌లో పర్యావరణ అధ్యాయనంపై నిర్వహించే నేచర్ క్యాంపునకు మంగళవారం అనుముల మండలంలోని కొత్తపల్లి హైస్కూల్ విద్యార్థులు తరలి వెళ్లారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల మేరకు జిల్లాలోని ఐదు పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు నాగార్జున సాగర్‌లో నిర్వహించనున్న పర్యావరణ అధ్యాయనం నేచర్ క్యాంపులో జిల్లా నుంచి ఎంపిక చేసిన ఐదు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారు. అందులో భాగంగానే కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పర్యావరణ అధ్యాయనంపై నేచర్ క్యాంపుకు తరలి వెళ్లారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నేచర్ క్యాంపులో పర్యావరణ అధ్యాయనంపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కూర్మారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, ఉపాధ్యాయులు జీ.వీ రామకృష్ణ, చింతల వెంకటేశ్వర్లు, సూర్యకాంతం, హేమలత, వాణి, జ్యోతి, విద్యార్థులు ఉన్నారు.



నేచర్ క్యాంపుకు తరలి వెళ్తున్న కొత్తపల్లి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

భద్రతపై భరోసా కల్పించేందుకే కవాతు

మిర్యాలగూడ అర్బన్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలకు భద్రపై భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ రాజశేఖరరాజు అన్నారు. మంగళవారం పారా మిలటరీ బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు (ఫ్లాగ్‌మార్చ్) నిర్వహించారు. పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు బంగారిగడ్డ, సీతారాంపురం, ఎన్‌ఎస్పీ క్యాంపు, ప్రకాశ్‌నగర్ ప్రాంతాల్లో కవాతు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖరరాజు మాట్లాడుతూ వరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐ లు జి.సుదాకర్, నాగార్జున, వీరబాబు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న పోలీసులు

పంటల సాగు పద్ధతులపై శిక్షణ

త్రిపురారం : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం రైతులు, వ్యవసాయ అధికారులు, డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పండ్ల తోటల పరిశోధన స్థానం సంగారెడ్డి శాస్త్రవేత్త డాక్టర్ సుచరిత వేసవిలో మామిడిలో పిందె రాలడం అందుకు గల కారణాలు సాగులో వివిధ రకాల చీడపీడలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ జగిత్యాల డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వివిధ పంటల్లో కలిగే నష్ట నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయం సాగులో పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సమాధానాలతో అవగాహన కల్పించారర్థీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం రైతు వేదికలో శిక్షణకు హాజరైన రైతులు, అధికారులు

జాతరలో తప్పిపోయిన మిర్యాలగూడ వాసి



కందరబోయిన వరదరాజు

ఖమ్మం రూరల్: ఖమ్మం రూరల్ మండలం తీర్థాల లో మహాశివరాత్రి సందర్భంగా జరిగిన జాతరకు వచ్చిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కందరబోయిన వరదరాజు(56) తప్పిపోయాడు. ఈ నెల 8న కుటుంబంతో కలిసి జాతరకు వచ్చిన ఆయన మధ్యలో విడిపోయాడు. ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియడం లేదని కుటుంబీకులు చెప్పారు. వరదరాజు కుటుంబం మిర్యాలగూడ పట్టణం నందిపాడులోని ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా నివాసముంటోంది.

ఘనంగా సంప్రోక్షణ మహోత్సవ పూజలు



కలశ పూజలో పాల్గొన్న భక్తులు

హాలియా : పట్టణంలోని సీతారామాలయ నిర్మాణించి 12ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అష్టబంధన మహాలయ సంప్రోక్షణ మహోత్సవ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూరోహితులు వెంకటాచార్యులు, రమణశర్మ ఆధ్వర్యంలో ఆలయ సంప్రాక్షణ పూజలను నిర్వహించారు. అనంతరం వక్తలు మాతృశ్రీ యోగినీ మాత, రామానుజ సహస్రాబ్ది రూపశిల్ప డీవీఎన్ ప్రసాద్ భక్తులకు తమ ప్రవచనాలను వినిపించారు. అనంతరం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, మాజీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, చిన్న నారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియోషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, సాయి మందిరం చైర్మన్ తేలపోలు శేఖర్, టైం స్కూల్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదళ్ళ లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, సక్రూ నాయక్, శివకుమార్, ఊర వేణు, మహిళ భక్తులు తదితరులు ఉన్నారు.